మహారాష్ట్రలో 20 వరకూ వడగాల్పులు

- ఐఎండి హెచ్చరిక

ముంబయి : మహారాష్ట్రలో భానుడు ఉగ్రరూపం చూపిస్తున్నాడు. కొన్ని రోజులుగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో భారీ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రస్తుత వేసవికాలంలో ఇప్పటివరకూ దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రత అకోలా జిల్లాలో 44.2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయింది. వార్ధా, అమరావతి, నాగ్‌పూర్ జిల్లాల్లోనూ ఎండలు తీవ్రంగా ఉంటున్నాయి. మహారాష్ట్రతో సహా ఆరు రాష్ట్రాలకు మరో నాలుగు రోజుల పాటు అంటే ఈ నెల 20 వరకూ వడగాల్పుల హెచ్చరికను భారత వాతావరణ శాఖ (ఐఎండి) శుక్రవారం జారీ చేసింది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గడ్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లోని కొన్ని ప్రాంతాల్లోనూ ఈ నెల 20 వరకూ వడగాల్పులు హెచ్చరికలను జారీ చేసింది. ఐఎండి హెచ్చరికల ప్రకారం రాబోయే మూడు రోజుల్లో మహారాష్ట్రలోని కొంకణ్ ప్రాంతంలోని కొన్ని భాగాల్లో గరిష్ట ఉష్ణోగ్రత మరో రెండు డిగ్రీల సెల్సియస్‌కు పెరగనుంది. పాలగడ్, థానే, ముంబయి, రాయ్‌గడ్, రత్నగిరి, సింధుదుర్గ్ వంటి ప్రాంతాల్లో వేడి, ఉక్కపోతతో కూడిన పరిస్థితులు ఉంటాయి. అలాగే, మధ్య మహారాష్ట్ర జిల్లాలైన ధూలే, జల్గావ్, నాసిక్, అహిల్యానగర్, సతారా, సాంగ్లి, షోలాపూర్‌లో వడగాల్పుల పరిస్థితి ఏర్పడనుంది. మరఠ్వాడా ప్రాంతంలోని కొన్ని భాగాల్లోనూ వడగాల్పులు ఏర్పడనున్నాయి.

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

ప్రజాశక్తి-బొమ్మనహాల్

వ్యవసాయ పొలంలో బోరు మరమ్మతులు చేయడానికి వెళ్లి ఓ యువకుడు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన సంఘటన శుక్రవారం బొమ్మనహాల్ మండలంలో చోటుచేసుకుంది. మృతుడి తండ్రి తెలిపిన వివరాల మేరకు.. ఏలంజి గ్రామానికి చెందిన బోయ గంగన్న కుమారుడు బోయ వన్నూరుస్వామి(18) కొలగాన హళ్లి రెవెన్యూ పరిధిలోని ఓ రైతు వ్యవసాయ పొలంలో బోరు మరమ్మతులు చేయడానికి వెళ్లాడు. పైపు బోరు బావిలో దింపి పైకి లేపుతుండగా బోరుపై ఉన్న విద్యుత్ వైర్లకు ఐరన్ పైపు తగలడంతో విద్యుత్ సరఫరా జరిగి వన్నూరుస్వామి షాక్‌కు గురై అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయారు. వెంటనే తోటి వారు అతడిని బొమ్మనహాల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం బళ్లారికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు.

'టైమ్' ప్రభావశీలురు : కనిపించని మోడీ పేరు

- ట్రంప్, జిన్‌పింగ్, మమ్దానీ వంటి నాయకులకు చోటు
- నేపాల్, బంగ్లా పిఎంలకు దక్కిన స్థానం

న్యూఢిల్లీ : ప్రతిష్టాత్మక టైమ్ మ్యాగజైన్ 2026 సంవత్సరానికి విడుదల చేసిన ప్రభావశీలుల జాబితాలో ప్రపంచ నాయకులు, వ్యాపారవేత్తలు, టెక్ నిపుణులు, కళాకారులు చోటు సంపాదించారు. లీడర్స్ జాబితాలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, చైనా ప్రెసిడెంట్ షీ జిన్‌పింగ్, న్యూయార్క్ యువ మేయర్ జోహ్రాన్ మమ్దానీతో పాటు పలువురు నాయకులు ఉన్నారు. ఉన్నారు. భారత ప్రధాని మోడీకి మాత్రం ఈ జాబితాలో స్థానం దక్కకపోవడం గమనార్హం. అయితే ముగ్గురు భారతీయులు ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు.

ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన టైమ్ మ్యాగజైన్ 2026 ఏడాదికి గానూ 'టైమ్ 100 ప్రభావశీలుల జాబితా'ను విడుదల చేసింది. ఈ జాబితాలో ప్రపంచ రాజకీయాలు, వ్యాపారాలు, సాంకేతికత, కళలు, సామాజిక రంగాల్లో ప్రభావం చూపిన వంద మంది ప్రముఖుల పేర్లు ఉన్నాయి.

కనిపించని మోడీ పేరు

ఈ జాబితాలో భారత ప్రధాని మోడీ పేరు కనిపించలేదు. అయితే పొరుగుదేశాలైన నేపాల్ ప్రధాని బాలేంద్ర షా, బంగ్లాదేశ్ ప్రధాని తారిక్ రెహ్మాన్‌లు ఈ జాబితాలో పేర్లు సంపాదించారు. న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మమ్దానీ వంటి నాయకులు చోటు సంపాదించారు. ట్రంప్, జిన్‌పింగ్‌లతో పాటు ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, క్యాథలిక్ చర్చ్ హెడ్ పోప్ లియో 14, కెనడా ప్రధాని మార్క్ కార్నీ, మెక్సికో ప్రెసిడెంట్ క్లాడియా షీన్‌బామ్, జపాన్ ప్రధాని సనై తకైచీ, కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసామ్, యూఎస్ ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, యూఎస్ సెనెటర్ మార్క్ కెల్లీ వంటి నాయకులు ఈ ప్రభావశీలుల జాబితాలో ఉన్నారు.

ముగ్గురు భారతీయులకు చోటు

ఈ ఏడాది ముగ్గురు భారతీయులు ఈ ప్రతిష్టాత్మక జాబితాలో చోటు సంపాదించారు. ఇందులో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్, బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, ప్రఖ్యాత చెఫ్ వికాస్ ఖన్నాలు ఉన్నారు. వికాస్ ఖన్నా ముఖ్యంగా భారతీయ వంటకాలను ప్రపంచస్థాయిలో పరిచయం చేసిన ప్రముఖ చెఫ్‌గా గుర్తింపు పొందారు.

ఢిల్లీని తమిళనాడు ఓడించింది : స్టాలిన్

చెన్నై : ఢిల్లీని తమిళనాడు ఓడించిందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, డిఎంకె అధ్యక్షులు ఎంకె స్టాలిన్ వ్యాఖ్యానించారు.

శుక్రవారం లోక్‌సభలో 131వ రాజ్యంగ సవరణ బిల్లు వీగిపోయిన వెంటనే స్టాలిన్ సోషల్ మీడియాలో స్పందించారు. అలాగే, 'ఏప్రిల్ 23న ఢిల్లీ అహంకారాన్ని, ఆ అహంకారానికి మద్దతు ఇస్తున్న బానిసలను సంయుక్తంగా మేం ఓడిస్తాం' అని స్టాలిన్ తెలిపారు. ఈ నెల 23న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే.

మత్స్యకారుల ఆస్తులు ప్రైవేట్‌పరం

- మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల ఆస్తులను ప్రైవేటుపరం చేస్తోందని మాజీ మంత్రి, వైసిపి డాక్టర్ వింగ్ రాష్ట్ర అధ్యక్షులు సీదిరి అప్పలరాజు తెలిపారు. శ్రీకాకుళంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి, టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్, ఆయన బినామీ కొల్లు రవీంద్ర మత్స్యకారుల ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం 10 ఫిషింగ్ హార్బర్లు, నాలుగు పోర్టులు, ఆరు ఫిషింగ్ ల్యాండ్ కేంద్రాలు ప్రారంభిస్తే, ప్రస్తుత ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తూ మత్స్యకారుల సంక్షేమాన్ని విస్మరిస్తోందని విమర్శించారు. మత్స్యకారుల వలసల నియంత్రణలో ప్రభుత్వం విఫలమైందన్నారు. పి-4 విధానం అమల్లోకి తీసుకువచ్చి మత్స్యకారులకు తీరని అన్యాయం చేస్తోందన్నారు. మత్స్యకారుల ఆస్తులు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తే సహించేది లేదని, ఉద్యమం తప్పదని హెచ్చరించారు. మత్స్యకారుల ఆధీనంలో హార్బర్లు, పోర్టులు ఉండాలన్నారు. ప్రశ్నించే వైసిపి నాయకులపై ప్రభుత్వం రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తోందని విమర్శించారు. అతి త్వరలోనే ప్రభుత్వంపై ప్రజల తిరుగుబాటు తప్పదన్నారు.

రన్నింగ్ బైక్‌లో ఎగసిపడిన మంటలు

ప్రజాశక్తి- చింతపల్లి (అల్లూరి జిల్లా)

చింతపల్లి మండల కేంద్రంలో పాత బస్టాండ్ నుంచి టీ జంక్షన్ వైపు వెళ్తున్న పల్సర్ ద్విచక్ర వాహనం నుండి అకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. రన్నింగ్‌లో ఉన్న వాహనం నుండి ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో వాహనదారుడు రింతడ గ్రామానికి చెందిన జయరాజ్ అప్రమత్తమై వెంటనే బైక్‌ను పక్కకు నిలిపివేసి ప్రాణాలతో బయటపడ్డాడు. ముత్యాలమ్మ జాతర ముగింపు సందర్భంగా భారీగా తరలివచ్చిన యాత్రికులు, ప్రయాణికులు, రహదారి పక్కన ఏర్పాటు చేసిన తాత్కాలిక దుకాణాల్లో ఉన్న వ్యాపారులు ఈ ఘటనతో ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. సమయస్ఫూర్తి ప్రదర్శించిన స్థానికులు, దుకాణదారులు వెంటనే స్పందించి ఇసుక, నీరు పోసి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

అమెరికా ఆయుధ సరఫరాల్లో ఆలస్యం

- ఇరాన్ యుద్ధం కారణంగా యూరప్ దేశాలపై ప్రభావం

వాషింగ్టన్ : ఇరాన్‌తో యుద్ధం కారణంగా దాని ప్రభావం అమెరికా నుంచి యూరప్‌కు జరిగే ఆయుధ సరఫరాపై పడింది. కొన్ని యూరప్ దేశాలకు ముందుగా ఒప్పందం కుదిరిన ఆయుధాల సరఫరాలు ఆలస్యమయ్యే అవకాశం ఉందని అమెరికా అధికారులు తెలిపారు. ఇది ప్రధానంగా ఇరాన్ యుద్ధం కొనసాగుతుండటంతో అమెరికా ఆయుధ నిల్వలు తగ్గిపోవడం కారణంగా జరుగుతోందని సమాచారం. ఈ ఆలస్యం ముఖ్యంగా బాల్టిక్ ప్రాంతం, స్కాండినేవియా దేశాలను ప్రభావితం చేస్తుందని వారు తెలిపారు. ఈ ఆయుధాలు యూరప్ దేశాలు అమెరికా ఫారిన్ మిలిటరీ సేల్స్ (ఎఫ్ఎంఎస్) ప్రోగ్రామ్ ద్వారా కొనుగోలు చేసినవే అయినప్పటికీ.. అవి ఇంకా పంపిణీ కాలేదు. ఇటీవల అమెరికా అధికారులు దైపాక్షిక సందేశాల ద్వారా ఈ సరఫరాలు ఆలస్యమవుతాయని యూరప్ అధికారులకు తెలియజేశారు. కాగా యూరప్ అధికారులు ఈ పరిస్థితిపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇది తమ రక్షణ సిద్ధతను దెబ్బతీస్తోందని ఆందోళన చెందుతున్నారు. ఎఫ్ఎంఎస్ ప్రోగ్రామ్ కింద ఆయా దేశాలు అమెరికా తయారీ ఆయుధాలను కొనుగోలు చేస్తాయి. ఈ ప్రక్రియలో అమెరికా ప్రభుత్వం లాజిస్టిక్ సహాయం అందిస్తుంది. డోనాల్డ్ ట్రంప్ అధ్యక్షులుగా ఉన్న సమయంలో.. యూరప్ దేశాలను అమెరికా ఆయుధాలు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేసింది. అయితే ఈ తరహా సరఫరాల్లో తరచుగా ఆలస్యాలు జరుగుతుండటంతో యూరప్ దేశాల్లో అసంతృప్తి పెరుగుతోంది. దీంతో కొంత మంది అధికారులు యూరప్‌లోనే తయారయ్యే ఆయుధాలపై దృష్టి పెట్టడం ప్రారంభించారు. ఇరాన్ యుద్ధానికి ముందే, అమెరికా భారీగా తన ఆయుధ నిల్వలు వినియోగించింది. ముఖ్యంగా రష్యా 2022లో ఉక్రెయిన్‌పై దాడి చేసిన తర్వాత, అలాగే గాజాలో ఇజ్రాయిల్ సైనిక చర్యలు ప్రారంభమైనత తర్వాత కూడా అమెరికా భారీగా ఆయుధాలను వినియోగించింది.

బంగారం దిగుమతులకు 15 బ్యాంక్‌లకు అనుమతి

న్యూఢిల్లీ : బంగారం, వెండి దిగుమతి చేసుకునేందుకు 15 ప్రముఖ బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్, ఐసిఐసిఐ వంటి 15 బ్యాంకులు 2026 ఏప్రిల్ 1 నుండి 2029 మార్చి 31 వరకు మూడేళ్ల పాటు ఈ దిగుమతులు చేపట్టవచ్చు. అయితే.. యూనియన్ బ్యాంక్, స్టెర్ బ్యాంకులకు మాత్రం కేవలం బంగారం దిగుమతికి మాత్రమే కేంద్రం పరిమితంగా అనుమతినిచ్చింది. యాక్సిస్ బ్యాంక్, బిఒఐ, డాయిష్ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్, ఇండస్ట్రియల్ అండ్ కమర్షియల్ బ్యాంక్ ఆఫ్ చైనా లిమిటెడ్, ఐసిఐసిఐ బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్, కోటక్ మహీంద్రా బ్యాంక్, కరూర్ వైశ్యా బ్యాంక్, పిఎన్‌బి, ఆర్‌బిఎల్ బ్యాంక్, యెస్ బ్యాంక్ లిమిటెడ్ ఈ జాబితాలో ఉన్నాయి. గతంలో ఇచ్చిన అనుమతుల గడువు మార్చి 31తో ముగియడంతో కొత్త ఉత్తర్వులు రాకముందు టన్నుల కొద్దీ బంగారం, వెండి కస్టమ్స్ క్లియరెన్స్ లభించక నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మూడేళ్ల సుదీర్ఘ కాలానికి నోటిఫికేషన్ విడుదల చేయడంతో బ్యాంకులు, బులియన్ వ్యాపారులకు పెద్ద ఊరట లభించింది. ఈ నిర్ణయం వల్ల మార్కెట్‌లో బంగారం సరఫరా మెరుగుపడటమే కాకుండా దిగుమతుల్లో ఉన్న అనిశ్చితి తొలగిపోనుంది.

నెట్‌ఫ్లిక్స్ ఛైర్మన్ హేస్టింగ్స్ నిష్క్రమణ

వాషింగ్టన్ : ఆన్‌లైన్ స్ట్రీమింగ్ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ సహ-వ్యవస్థాపకుడు, ప్రస్తుత ఛైర్మన్ రీడ్ హేస్టింగ్స్ (65) తన 29 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానానికి ముగింపు పలికారు. 1997లో ఒక చిన్న డివిడి అద్దె సర్వీస్‌గా ప్రారంభమైన సంస్థను ప్రపంచ స్థాయి వినోద సామ్రాజ్యంగా తీర్చిదిద్దడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఇకపై తన సమయాన్ని సేవా కార్యక్రమాలకు కేటాయించనున్నట్లు ప్రకటించిన హేస్టింగ్స్, రాబోయే వార్షిక సమావేశంలో తిరిగి ఎన్నికలకు నిలబడటం లేదని స్పష్టం చేశారు. హేస్టింగ్స్ నిష్క్రమణతో ఒక్క రోజులో నెట్‌ఫ్లిక్స్ షేర్ 9 శాతం క్షీణించింది.

కాప్ సదస్సుకు ఆతిథ్యం ఇవ్వడం లేదు

- కేంద్ర ప్రభుత్వం వెల్లడి

న్యూఢిల్లీ : పర్యావరణ మేథో చర్చలకు సంబంధించి నిర్వహించే కాన్ఫరెన్స్ ఆఫ్ ది పార్టీస్ (కాప్-33) సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇవ్వడం లేదని కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ధృవీకరించింది. విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పత్రికా సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. కాప్ 33కి ఆతిథ్యమిస్తామన్న ఆఫర్ నుండి భారత్ వైదొలగిందని, అనేక అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఈ నిర్ణయానికి వచ్చామని చెప్పారు. అయితే, వాతావరణ మార్పులను తగ్గించడంపై తన బాధ్యతకు భారత్ పూర్తిగా కట్టుబడి వుందని స్పష్టం చేశారు. పారిస్ ఒప్పందం నిబద్ధతలను పూర్తిగా నెరవేర్చిన 20 దేశాల్లో భారత్ కూడా ఒకటని గుర్తు చేశారు. 2023లో దుబాక్‌లో కాప్ 28 సమావేశాలు జరుగుతున్నపుడు కాప్ 33 సమావేశాలకు ఆతిథ్యమివ్వాలని భారత్ ఆసక్తి కనబరిచింది. ప్రధాని మోడీ ఈ విషయాన్ని ఆనాడు ప్రకటించారు.

కరెంట్ ఎకౌంట్ లోటు కుదుపు..!

- జిడిపిలో 2 శాతానికి చేరొచ్చు క్రిసిల్ రేటింగ్ ఎజెన్సీ అంచనా.

న్యూఢిల్లీ : ముడి చమురు ధరలు పెరిగితే భారతదేశ కరెంట్ అకౌంట్ లోటు (సిఎడి) జిడిపిలో 2 శాతానికి చేరుకునే అవకాశం ఉందని ప్రముఖ రేటింగ్ ఎజెన్సీ క్రిసిల్ వెల్లడించింది. భారత ఉత్పత్తులపై అమెరికా అధిక టారిఫ్‌లకు తోడు ముడిచమురు ధరలు సగటున బ్యారెల్‌కు 75-80 డాలర్ల మధ్య ఉంటే గత ఆర్థిక సంవత్సరం 2025-26 శాతానికి 0.8 శాతంగా అంచనా వేయగా.. ప్రస్తుత 2026-27లో సిఎడి 1.5 శాతానికి చేరొచ్చని హెచ్చరించింది. విదేశాల నుంచి వచ్చే రాబడి కంటే భారత చెల్లింపులు అధికంగా ఉన్నప్పుడు కరెంట్ ఎకౌంట్ లోటు ఏర్పాడుతుంది. ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా ముడిచమురు ధరలు బ్యారెల్‌కు 82-87 డాలర్ల వద్ద కొనసాగితే.. ఈ లోటు జిడిపిలో 2 శాతానికి పెరిగే అవకాశం ఉంది. అయితే.. సేవల రంగానికి సంబంధించిన వాణిజ్యం మిగులులో ఉండటం వల్ల ఈ లోటు మరికొంత పెరగకుండా పరిమితం కావచ్చని నివేదిక తెలిపింది. ముఖ్యంగా పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం.. దాని కాలపరిమితి, తీవ్రత వంటి అంశాలు అంతర్జాతీయ వాణిజ్యం, వస్తువుల ధరలపై తీవ్ర ప్రభావం చూపుతాయని విశ్లేషించింది. గత ఫిబ్రవరి వరకు సగటున 0.3 శాతం వృద్ధిని నమోదు చేసిన భారతదేశ వస్తువుల ఎగుమతులు.. మార్చి నెలలో గతేడాదితో పోలిస్తే 7.4 శాతం తగ్గి 38.9 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. ఈ క్షీణతకు ప్రధానంగా రత్నాలు, ఆభరణాల ఎగుమతులు 29.3 శాతం పడిపోవడం ప్రధాన కారణం.

ఉమ్మడి అనంతపురం జిల్లా

జడ్‌పి సిఇఒగా విజయలక్ష్మి

ప్రజాశక్తి -అనంతపురం

ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ సిఇఒగా విజయలక్ష్మి నియమితులయ్యారు. ఆమె ప్రస్తుతం గుంతకల్లు డిడిఒగా పనిచేస్తున్న ఆమెను జెడ్పీ రెగ్యులర్ సిఇఒగా ప్రభుత్వం శుక్రవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. ఒకటి, రెండు రోజుల్లో ఆమె బాధ్యతలు చేపట్టనున్నారు. గతంలో డ్వామా ఎపిడిగా పని చేస్తూ, ఐసిడిఎస్ ఇన్‌ఛార్జి పిడీగానూ ఆమె పని చేశారు. ఇటీవలి కాలంలో జడ్‌పి పాలన అస్తవ్యస్తంగా మారి, అనేక అక్రమాలు, అవకతవకలు జరిగాయనే విమర్శలు పెద్ద ఎత్తున వ్యక్తం అవుతున్నాయి.

WIZZMONI FINANCIAL SERVICES LIMITED
(Formerly Unimoni Financial Services Ltd)
RO: N.G. 12 & 13 Ground Floor, North Block, Manipal Centre, Dickenson Road, Bangalore - 560 042. CIN No.U85110KA1995PLC018175

బహిరంగ ప్రకటన

తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం WIZZMONI FINANCIAL SERVICES LIMITED (formerly Unimoni Financial Services Ltd) ద్వారా 25.04.2026 ఉదయం 10:00 గంటలకు దగువ ఇవ్వబడిన సంబంధితకేంద్రాలలో నిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేస్తున్నాం. వేలం వేయబోయే బంగారు ఆభరణాలు బకాయిలు చెల్లించడంలో విఫలమైనమావివిధ కస్టమర్ల రుణఖాతాలకు చెందినవి,. ఈ రుణగ్రహీతలకు మా వేలం నోటీసులు సక్రమంగా జారీ చేయబడ్డాయి, మా వివిధ కస్టమర్లు గడువు ముగిసిన ఋణం తిరిగి చెల్లించనందున వేలం వేయడం జరుగుతుంది,ఈక్రింద వేలం వేయబడే బంగారు ఆభరణాలు బ్రాంచ్ పేరుతో పేర్కొన్నాం.

Auction Centre Address & Loan Nos: KHAMMAM (KHM - D No 8-3-215 , First Floor beside Indus Ind Bank,Wyra Roakhammam, Khammam -507001, Contact no : 9959617256) 2263461, 2278308, 2240826, 2211097, 2211108, 2246414, 2247312, 2277905, 2242366, 2308302, 2278323. KURNOOL (KNL - NO. 40/383/29 & 30,BHUPAL COMPLEX ,PARK ROAD, KURNOOL,Contact:9949016567) 2294779, 2244127.

(Reserves the right to alter the number of accounts to be auctioned &/ postpone / cancel the auction without any prior notice.)

ఇండియన్ బ్యాంక్ ఇలాహాబాద్ ALLAHABAD
ఎం.ఎం.పాడు బ్రాంచి
23-1-3, ఎన్. లక్ష్మణరావు వీధి, సత్యనారాయణపురం, విజయవాడ-11.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

Notice of sale under Rule 6(2), 8(6) & 8(9) of The Security Interest (Enforcement Rules) 2002 under The Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act 2002

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, ఎం.ఎం.పాడు బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా ఉంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతి పై విక్రయించబడునని యావన్మందికి ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు తనఖాదారు(లు) ఇందుమూలముగా సూచించడమైనది. సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు చెల్లించాల్సిన బకాయిలు, తదుపరి వడ్డీ ఖర్చులు, ఇతర ఛార్జీలు మరియు వాటిపై ఖర్చులతో పాటు చెల్లించాల్సిన మొత్తాన్ని రికవరీ చేయడానికి.

ఈ వేలం తేది మరియు సమయం: 21-05-2026, ఉ.10.00 గం. నుండి సా.05.00 గం. వరకు

నోడల్ బ్యాంక్ అకౌంట్ నెం. & అకౌంట్ పేరు: 6125500634 - ఈ-అక్షన్ ఇయం.డి అకౌంట్, విజయవాడ తోస్ బ్రాంచి పేరు & ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: ఇండియన్ బ్యాంక్, గాంధీనగర్ బ్రాంచి, ఐ.ఎఫ్.ఎస్.సి: IDIB 000 G001

ఆస్తులను మరియు సంబంధిత డాక్యుమెంట్స్‌ను తనిఖీ చేయు తేది మరియు సమయం: 17-04-2026 నుండి 20-05-2026 మధ్యన ఉ.10.00 గం. నుండి సా.04.00 గం. వరకు

టెండర్ ఫామ్ తో పాటు కె.వై.సి డాక్యుమెంట్లు సమర్పించుటకు తేది మరియు సమయం: 17-04-2026 నుండి 20-05-2026 మధ్యన ఉ.10.00 గం. నుండి సా. 04.00 గం. వరకు

ఇయం.డి సొమ్మును గ్లోబల్ ఇయం.డి వాలెట్‌లో ట్రాన్స్‌ఫర్ చేయుటకు చివరి తేది: 21-05-2026

పేర్లు మరియు చిరునామా: 1. శ్రీమతి బొమ్మిన లక్ష్మి లత, (ఋణగ్రహీత / తనఖాదారు - HL), భర్త: బొమ్మిన రవి కుమార్, ఫ్లాట్ నెం. 1, 5ఎ, 2వ అంతస్తు, హెచ్.ఆర్.టి ఆకాష్, లోటస్ ల్యాండ్ మార్క్, కేదారేశ్వరపేట, విజయవాడ-3, ఎన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్. 2. శ్రీ బొమ్మిన రవి కుమార్, తండ్రి: బి. సూర్య ప్రకాష్ రావు, (సహ-ఋణగ్రహీత - HL), ఫ్లాట్ నెం. 1, 5ఎ, 2వ అంతస్తు, హెచ్.ఆర్.టి ఆకాష్, లోటస్ ల్యాండ్ మార్క్, కేదారేశ్వరపేట, విజయవాడ-3, ఎన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్. 3. మెస్సర్స్ ట్రేడ్ జోన్, (ఋణగ్రహీత), ప్రొప్రయిటర్: శ్రీ బొమ్మిన రవి కుమార్, ఫ్లాట్ నెం. 1, 2వ అంతస్తు, హెచ్.ఆర్.టి ఆకాష్ 5ఎ, లోటస్ ల్యాండ్ మార్క్, కేదారేశ్వరపేట, విజయవాడ-3. 4. శ్రీమతి బొమ్మిన లక్ష్మి లత, (హామీదారు / తనఖాదారు - మెస్సర్స్ ట్రేడ్ జోన్), భర్త: బొమ్మిన రవి కుమార్, ఫ్లాట్ నెం. 1, 5ఎ, 2వ అంతస్తు, హెచ్.ఆర్.టి ఆకాష్, లోటస్ ల్యాండ్ మార్క్, కేదారేశ్వరపేట, విజయవాడ-3, ఎన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

బ్యాంక్‌కు చెల్లించాల్సిన బకాయి మొత్తం: ది. 15.04.2026 నాటికి రూ. 31,71,213.84 పై వడ్డీ & ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు

స్థిరాస్తి వివరములు: విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లాలోని విజయవాడ సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధిలో, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిమితుల్లోని విజయవాడ గ్రామ భాగం, కేదారేశ్వరపేట, ప్రతీక్ నగర్, సమీప డోర్ నెం. 20-1-34, పాత సర్వే నెం.లు 102, 102/2, 104-1సి, ఎన్.టి.ఎస్. నెం.లు 8 నుండి 10, 6/1, 6/2, సర్వే నెం.లు 101/1, 102/1, 104/3, సర్వే నెం.లు 106/3, 105, 113/2, 111/2, 112, 113/1, 114/1, 109, ఎన్.టి.ఎస్. నెం. 15, ఎన్.టి.ఎస్. నెం. 17/సి, రెవెన్యూ వార్డు నెం. 8, బ్లాక్ నెం. 3లో యు.డి.ఏ ద్వారా జారీ చేయబడిన ప్రస్తుత సంబంధిత సర్వే నెంబర్లు అనగా బ్లాక్ నెం. 15లో ఎన్.టి.ఎస్. నెం. 1802, వార్డు నెం. 8లోని బ్లాక్ నెం. 32లో ఎన్.టి.ఎస్. నెం. 1812, బ్లాక్ నెం. 9లో ఎన్.టి.ఎస్. నెం.లు 1 నుండి 6 మరియు 7సి, బ్లాక్ నెం. 10లో ఎన్.టి.ఎస్. నెం. 60, 61, 62, 64, బ్లాక్ నెం. 11లో ఎన్.టి.ఎస్. నెం.లు 1152, 1159, బ్లాక్ నెం. 15లో ఎన్.టి.ఎస్. నెం. 1 నుండి 5, 6/సి, 7/సి, 8 నుండి 19, 20/సి, 21/సి, 24, వార్డు నెం. 14లోని బ్లాక్ నెం. 16లో ఎన్.టి.ఎస్. నెం.లు 5, 1, 2, 3/సి, 5/సి, 6/సి, 7/సి, బ్లాక్ నెం. 11లో ఎన్.టి.ఎస్. నెం.లు 115 నుండి 119, వార్డు నెం. 14లోని బ్లాక్ నెం. 9లో ఎన్.టి.ఎస్. నెం.లు 2, 4 మరియు 6, మున్సిపల్ వార్డు నెం. 12 పరిధిలో "లోటస్ ల్యాండ్ మార్క్" గా పిలువబడే ఎల్.పి. నెం. 11/2004 మరియు సవరించిన ఎల్.పి నెం. 4/2006లోని ఫ్లాట్ (బ్లాక్) నెం. 2, 3, 4 మరియు 5వ భాగం రోడ్డు నెం.1, సెక్టార్-2.

మొత్తం 6958 చదరపు గజాలు లేదా 5817.79 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలంలో 70 చదరపు గజాలు లేదా 58.52 చదరపు మీటర్ల అవిభక్త వాటా. హద్దులు: ఉత్తరం: మెస్సర్స్ ఆంధ్ర సిమెంట్స్ లిమిటెడ్‌కు చెందిన గోడ, దక్షిణం: 60 అడుగుల రోడ్డు, తూర్పు: లోటస్ క్రియేటర్స్ యొక్క ఆస్తి, పడమర: మెస్సర్స్ ఆంధ్ర సిమెంట్స్ లిమిటెడ్‌కు చెందిన గోడ.

ఐటమ్ నెం.2: "హెచ్.ఆర్.టి ఆకాష్" లోని రెండో అంతస్తులో గల ఫ్లాట్ నెం. 1, బ్లాక్ నెం. 5ఎ, అసెస్‌మెంట్ నెం. 17350 ఎం/428, కొత్త అసెస్‌మెంట్ నెం. 425575, 1250.53 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా, 50 చదరపు అడుగుల ఉమ్మడి ఏరియా మరియు 100 చదరపు అడుగుల కార్ పార్కింగ్ ఏరియాను కలిగి ఉంది. హద్దులు: ఉత్తరం: ఖాళీ స్థలం మరియు మెట్లు, దక్షిణం: ఖాళీ స్థలం, తూర్పు: ఖాళీ స్థలం మరియు కారిడార్, పడమర: ఖాళీ స్థలం.

ఆస్తి పై తాకట్టు రుణభారాలు : లేవు	రిజర్వు ధర: రూ. 72,50,000/-
ధరావత్తు : రూ. 7,25,000/-	బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-
ప్రాపర్టీ ఐడి.నెం: IDIB6112121663	

(గమనిక : బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్